తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

బుధవారం

8 ఏప్రిల్ 2026




# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తోంది

## హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి భూమి బాధితులను కలవడానికి వెళ్తుండగా అరెస్టు

- భూసేకరణ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్

**పరిగి, ఏప్రిల్ 5 (జనం సాక్షి):** ఫార్మా కంపెనీల పేరుతో రైతుల భూములను బలవంతంగా సేకరించడం సరైనది కాదని ధారూర్ మండలం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కే. వేణుగోపాల్ రెడ్డి అన్నారు. పరిగి మండలం రాపోల్, కాళపూర్ గ్రామాల్లో ఇండస్ట్రియల్ ప్రయోజనాల కోసం 1200 ఎకరాల భూమి సేకరిస్తున్న భూమి బాధితులను కలవడానికి మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్, మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి తదితరులు వెళ్తుండగా బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం ఏమిటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల నుంచి బలవంతపు భూసేకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీల పేరుతో రైతులను దగా చేస్తున్నారని, భూమిని నమ్ముకుని బతుకుతున్న రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్న రైతు కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్నారని విమర్శించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూములు తీసుకోవడం తప్ప మరే అభివృద్ధి కార్యక్రమాలు చేయడం లేదని, ఫార్మా పేరుతో భూములు సేకరించి చదును చేసి ఉంచడం తప్ప ఎటువంటి పనులు చేపట్టడం లేదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ వెళ్లినా ఫార్మా కంపెనీల గురించి మాత్రమే మాట్లాడుతున్నారు తప్ప నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ఇతర కంపెనీల గురించి చెప్పడం లేదని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా భూములు తీసుకోవడం తప్ప ప్రజల అవసరాలకు వాటిని వినియోగించడం లేదని, రైతులకు ఉపయోగపడకుండా వ్యక్తిగతంగా వాడుకోవడానికే భూసేకరణ చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. భూసేకరణ నిర్ణయాలు వెనక్కి తీసుకోకపోతే వికారాబాద్ జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతుల సమస్యలు తెలుసుకోవడానికి వెళ్తుంటే అరెస్టు చేయడం సరైనది కాదని, ప్రజా పాలన అంటూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడదని హెచ్చరించారు.

# శ్రీ చైతన్య పాఠశాలల్లో ఎస్‌కెజి చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**బోడుప్పల్-జనంసాక్షి :**
మేడిపల్లి ప్రాంతంలోని శ్రీ చైతన్య ప్రైమ్ స్కూల్,శ్రీ చైతన్య ఒలింపియాడ్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్.కె.జి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. చిన్నారుల విద్యా ప్రయాణంలో ముఖ్యమైన మైలురాయిగా భావించే ఈ వేడుకకు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం సాదర స్వాగతం పలికారు. పునాది స్థాయి విద్యను విజయవంతంగా పూర్తి చేసి ప్రాథమిక విద్యలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు గుర్తింపుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేయడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన రంగురంగుల నృత్యాలు, సాంస్కృతిక కార్య క్రమాలు ప్రేక్షకులను అలరించాయి. విద్యార్థులు తమలోని ప్రతిభ, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను చాటుతూ చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమం మొత్తం ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది.

విద్యార్థుల ప్రగతికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. చిన్నారుల జీవితంలో మధుర జ్ఞాపకాలను మిగిల్చిన ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## ఆపదలో ఉన్న ప్రజలకు ఆర్థికంగా

# అండగా నిలిచేది సీఎం సహాయనిధి



**చేవెళ్ల, ఏప్రిల్ 07 (జనంసాక్షి) :** ఆపదలో ఉన్న ప్రజలకు ఆర్థికంగా అండగా నిలిచేది ముఖ్యమంత్రి సహాయనిధి ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల మండలం, మున్సిపాలిటీకి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 47 మంది లబ్ధిదారులకు రూ.20 లక్షల 62 వేల 5 వందల రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే కాలే యాదయ్య లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రజలకు ఆర్థికంగా అండగా నిలిచే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్దిదారులకు చెక్కులను అందజేయడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, ఇది ప్రభుత్వం ప్రజల పట్ల చూపుతున్న బాధ్యత, కరుణ, నిబద్ధతకు ప్రతీక అని అన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు లేదా ఇతర ఆపదల సమయంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఇది ఒక పెద్ద ఊరటనిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షాన నిలుస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా కృషి చేస్తోంది. ఎవరికైనా కష్ట సమయంలో ప్రభుత్వం మీతో ఉందనే నమ్మకం కల్పించడం మా బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. ఇలాంటి పథకాలను మరింత పారదర్శకంగా, వేగంగా అమలు చేస్తూ, ప్రతి అర్హుడికి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి సహాయ సహాయనిధి లబ్ధి పొందిన ప్రతి కుటుంబం త్వరగా కోలుకుని సుఖశాంతులతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, క్రిష్ణా నాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ వైస్ చైర్మన్ రాములు, మాజీ సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, పడాల ప్రభాకర్, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, టేకులపల్లి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, లీయాకత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి తైబజార్ వేలంపాట

## రూ.4,40,500 ధర పలికిన తైబజార్ : సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్



**తలకొండపల్లి ఏప్రిల్ 07(జనంసాక్షి):** తలకొండపల్లి గ్రామపంచాయతీలో తైబజార్‌కు సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం వేలంపాట నిర్వహించారు.ఈ వేలం పాటలో పలువురు వ్యాపారులు పాల్గొని వేలం దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేశారు.ప్రారంభ ధర రూ,2లక్షల 70 వేలతో ప్రారంభించగా 5 మంది వ్యాపారులు వేలం పాటలో పోటాపోటీగా పాట కొనసాగించారు.రూ,4లక్షల 40 వేల 5 వందలకు పేరుమండ్ల జంగయ్య తైబజారును దక్కించుకున్నాడు.ఈ సందర్భంగా వేలంపాట దక్కించుకున్న జంగయ్యను పంచాయితీ పాలకవర్గం శాలువాతో సన్మానించారు.గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం వేలంపాట నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి జి.సత్యం వెల్లడించారు.ఈ వేలంపాట ద్వారా గ్రామపంచాయతీకి ఆదాయం వచ్చినట్లు సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్,వార్డ్ సభ్యులు పి.కుమార్, ఇ.వెంకటేష్, గ్రామ పెద్దలు కండే జగదీశ్వర్, పి.జంగయ్య, పి.ఆంజనేయులు, ఇ.మల్లేష్, టీ.రవి, జంగయ్య, పి.యాదయ్య, కె.పాండు, నర్సింహ్మా, యాదయ్య, సురేష్, పి.బాబ్లు, పి.శ్రీను, పి.జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పల్‌లో క్రికెట్ మ్యాచ్ సందడి -

## ఏప్రిల్ 13 నుంచి క్రీడా ఉత్సాహం



**హైదరాబాద్, ఉప్పల్ (జనంసాక్షి):** ఉప్పల్ క్రీడా మైదానంలో ఏప్రిల్ 13 నుంచి క్రికెట్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా నగరంలోని క్రీడాభిమానులకు ఇది శుభవార్తగా నిలిచింది.పోటీల నిర్వహణకు సంబంధించి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. క్రీడా ప్రాంగణంలో ప్రేక్షకుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు వెల్లడించారు. రవాణా, భద్రత తదితర అంశాలపై కూడా సంబంధిత శాఖలు చర్యలు చేపట్టాయి.జరగనున్న పోటీల సందర్భంగా మైదానం పరిసర ప్రాంతాల్లో కొంతమేర రాకపోకలకు అంతరాయం కలగవచ్చని అధికారులు తెలిపారు. ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## హబ్సీగూడలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**హబ్సీగూడ, (జనంసాక్షి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న సీఆర్ఎంపీ పథకం కింద హబ్సీగూడ విభాగానికి రూ.21 కోట్ల 60 లక్షల నిధులు మంజూరైన సందర్భంగా స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ పథకం కింద హబ్సీగూడ పరిధిలో రహదారుల మరమ్మతులు, నూతన రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయించబడ్డాయి. హబ్సీగూడ కూడలి నుండి ఉప్పల్ కూడలి వరకు రూ.12 కోట్లు, ఉప్పల్ క్రికెట్ మైదానం అంతర్గత రహదారికి రూ.2 కోట్లు 10 లక్షలు, ఎన్జీఆర్ఐ మెట్రో నిలయం నుండి మధుర భోజనశాల వరకు రూ.3 కోట్లు 20 లక్షలు, ఏక్ మినార్ మసీదు నుండి రామంతాపూర్ రహదారి వరకు రూ.2 కోట్లు 60 లక్షలు, హైదరాబాద్ ప్రజా పాఠశాల నుండి సాయి బాబా దేవాలయం వరకు రూ.1 కోటి 70 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మార్గదర్శకత్వంలో హబ్సీగూడ విభాగ కమిటీ ఆధ్వర్యంలో వీధి సంఖ్య 8లోని



స్వాతి తిఫిన్ కేంద్రం సమీపంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా యువ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, హబ్సీగూడ ప్రాంతానికి ఇంత భారీ స్థాయిలో నిధులు మంజూరు కావడం విశేషమని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి చర్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, రహదారులు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అలాగే ఉప్పల్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి, జిల్లా ఎస్టీ విభాగ అధ్యక్షుడు గణేష్ నాయక్, విభాగ అధ్యక్షుడు గన్నారం విజయ్ కుమార్, సీనియర్ నాయకులు లక్ష్మా రెడ్డి, పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు

### ల్యాప్‌టాప్‌ల పంపిణీ



**మల్కాజిగిరి ఏప్రిల్ 7 (జనంసాక్షి):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. 'బరాబరీ కలెక్టివ్' సంస్థ గత మూడు నెలలుగా నిర్వహించిన శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఆరుగురు విద్యార్థులకు వీటిని అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య బండి రాజు మాట్లాడుతూ,విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. బరాబరీ కలెక్టివ్ కోఆర్డినేటర్ లక్ష్మీ సింధూర, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. రాజేష్ కుమార్ మాట్లాడుతూ, శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలు ఉపాధికి తోడ్పడతాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అడవి రాజు, అధ్యాపకులు గుణాకర్, బ్రిజేష్, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘ భవన అభివృద్ధికి రూ.62 లక్షలు : పనులకు శ్రీకారం

**ఉప్పల్, ఏప్రిల్ 07 (జనంసాక్షి) :** ఉప్పల్‌లోని ముదిరాజ్ సంఘ భవనానికి అభివృద్ధి దశ ప్రారంభమైందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సంఘ భవన అభివృద్ధి కోసం రూ.62 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు.మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి ముదిరాజ్ సంఘ భవన అభివృద్ధి పనులను ప్రారంభించి మాట్లాడారు. కాలనీలలో సామూహిక భవనాలు, కుల సంఘాల భవనాలను పూర్తి స్థాయిలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గతంలో మిగిలిపోయిన పనులను కూడా పూర్తిచేస్తున్నామని వివరించారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు సమీకరించి ఉప్పల్ ముదిరాజ్ సంఘ భవనాన్ని మరింత అందంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కోట్ల రూపాయల నిధులు సమకూర్చి ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రహదారులు, మురుగునీటి కాల్వలు తదితర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తూ ఉప్పల్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్, బోరంపేట రమేష్, మహంకాళి కృష్ణ, ఈగ లక్ష్మణ్, ఈగ ఈశ్వరయ్య, పిట్టల సాయిలు, గంగాదేవి కరుణాకర్,



ఈగ బాబు, మంద శేఖర్, బోరంపేట రాము, తలారి వినయ్, కావలి రాము, రంగుల శేఖర్, అరటికాయల మల్లేష్, కంచెమీది రవీందర్ ముదిరాజ్, కంచెమీది శివయ్య, కోకొండ జగన్, రాపాక నర్సింగ్, ఈగ మురళి, కాయల శీను, మహంకాళి వేణు, మహంకాళి రాజు, కావలి హరి, ఈగ రాజేష్, బోరంపేట రవి, తలారి జహంగీర్, కస్తూరి లక్ష్మణ్, పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

**బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి**



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని రాజేంద్రనగర్ ఇంచార్జ్ పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజ్ ఆధ్వర్యంలో నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లక్ష్మీబాయి తమ అనుచరులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండేదని, నేడు రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం తీరు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ కు పట్టం కడతారని, బిఆర్ఎస్ మాత్రమే ప్రజల కోసం పని చేస్తుందని అన్నారు. లక్ష్మీబాయి మాట్లాడుతూ ప్రజల సమస్యలు పట్టించుకోకపోవడంతోనే బిఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, పాండు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాని రవికుమార్, నాయకులు శ్యాముల్, చంద్రశేఖర్, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యెస్ బ్యాంక్ సిఇఓగా వినయ్ టోన్సే బాధ్యతలు



**ఖైరతాబాద్, (జనంసాక్షి) :** ఎస్ బ్యాంక్ వృద్ధి లో తదుపరి దశకు మార్గ నిర్దేశం చేయడంలో భా గంగా ఎండీ, సీఈఓగా వినయ్ ఎం.టోన్సే బాధ్య తలు స్వీకరించినట్లు ఎస్ బ్యాంక్ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రక టనలో పేర్కొన్నారు.వారు మాట్లాడుతూ ఇది బ్యాంక్‌కు కొత్త అధ్యాయానికి నాంది అని అన్నా రు. టోన్సే నాయకత్వంలో యెస్ బ్యాంక్ స్థిరమైన వృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు వినియోగదారు ల అవసరాలపై దృష్టి సారిస్తూ, మారుతున్న కస్ట మర్ అవసరాలను తీర్చేందుకు బ్యాంక్ తన ప్రోడ క్ట ఆఫర్లను నిరంతరం అభివృద్ధి చేస్తోందని అన్నా రు. ఈ దృష్టి, బలమైన సంబంధాలను నిర్మించడం తో పాటు స్థిరమైన ఆదాయ వృద్ధిని నడిపించే సం బంధిత, విభిన్న పరిష్కారాలను అందించేందుకు సహకరిస్తుందని అన్నారు. ఉత్పాదకతను పెంచ డంతో పాటు కార్యకలాపాల విస్తరణకు దోహద పడుతూ, వినియోగదారులకు మెరుగైన సేవలను అందించేందుకు బ్యాంకుకు సహకరిస్తుందని తెలి పారు. కొత్త అవకాశాలను అన్వేషించడానికి, వేగం గా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ మార్కెట్లో పోటీ ప్రయోజనాన్ని కొనసాగించడానికి డిజిటల్ ఆవిష్క రణలకు నిరంతరం ప్రాధాన్యత ఇస్తూ, బ్యాంక్ పరి వర్తన ప్రయాణంలో సాంకేతికత కీలక ఉత్ప్రేరకం గా వ్యవహరిస్తోందని అన్నారు. బలమైన పాలన, స్థిరత్వం, రిస్క్ క్రమశిక్షణ, అలాగే కస్టమర్ నమ్మ కంపై బ్యాంక్ యొక్క అచంచల నిబద్ధత ఈ ప్రాధా న్యతలకు పునాది గా నిలుస్తోందన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా

## ఎల్ఓసి రూ.5 లక్షల చెక్కు అందజేత

**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** పేద ప్రజల వైద్య అవసరాలకు ఎల్లప్పుడూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అండగా నిలుస్తున్నారని మణికొండ మాజీ కౌన్సిలర్ కే రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆయన చొరవతో ఎమ్మెల్యేకు భాదుతుని ఆర్థిక పరిస్థితి పై వివరించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రూ.5 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మంగళవారం మణికొండ డివిజన్‌కు చెందిన గోపాల్ సింగ్ లోధా కుమారుడు పీయూష్ సింగ్ న్యూరో సమస్యతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స శస్త్రచికిత్సకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.5 లక్షల ఎల్ఓసి చెక్కు ను అందజేశారు.ఈ కార్యక్రమంలో బుదోలు శ్రీరాములు, ఏర్పుల కుమార్, శ్రవణ్ కుమార్, గంగాధర్ హరి తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ రిత్య పదవీ విరమణ సహజమే

- ఆల్ ఇండియా ఎన్ఐసీ అడ్వైజర్ కమిటీ చైర్మన్ సింగారపు శ్రీనివాస్
- వెంకటస్వామి దంపతులకు ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు



**మొయినాబాద్, (జనంసాక్షి):** ప్రభుత్వ, ప్రైవేటు పరంగా ఉద్యోగ రిత్య సమాజంలో పదవీ విరమణ అనేది సహజమేనని ఆల్ ఇండియా ఎన్ఐసీ అడ్వైజర్ కమిటీ చైర్మన్ సింగారపు శ్రీనివాస్, వికారాబాద్ ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ శ్రీరాములు, ఏజీఎం సుందర్ ఆలీలు పేర్కొన్నారు. మంగళ వారం మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో గల పావని రిసార్ట్ లో చేవెళ్ల డివిజన్ డెవలప్మెంట్ ఎల్ఐసీ అధికారి వెంకటస్వామి పదవీ విరమణ సన్మాన సభను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాణయ్య, వికారాబాద్ బ్రాంచ్ ప్రెసిడెంట్ కిచ్చన్న గారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో దంపతులకు వీడ్కోలు, సన్మాన సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వారు పాల్గొని దంపతులను గజమాలతో సన్మానించి పూలహారాలు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబంలో జీవిత భీమా అనేది ఎంతో ముఖ్యమైనదని అన్నారు. నేటి ప్రపంచ సమాజంలో ప్రమాదాలు ఎన్నో జరుగుతున్నప్పటికి ఎల్ఐసీ బీమా దేశవ్యాప్తంగా ప్రజలకు అండగా ఉందని తెలిపారు. భీమా పాలసీ ప్రతి ఒక్కరు తీసుకోని తమ బావితరాలకు ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. జాతీయ స్థాయిలో ఎల్ఐసీ భీమా ఎంతో మంది సద్వినియోగం చేసుకోవడం గర్వకారణంగా ఉందని తెలిపారు. వెంకటస్వామి చేవెళ్ల డివిజన్ డెవలప్మెంట్ ఎల్ఐసీగా పని చేస్తు పదవీ విరమణ పొందడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. అనంతరం వెంకటస్వామి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి మొయినాబాద్ మండలంలో ఎల్ఐసీ ఏజెంట్ గా పని చేస్తు ప్రజలకు సేవలు అందించడమే కాకుండా పాలసీలు నిర్వహిస్తు ప్రమాదవశాత్తు మరణించిన వారికి భీమా ద్వారా రావాల్సిన ఆర్థిక సహాయాన్ని చేకూర్చడం తనవంతు కృషిగా పని చేయడం జరిగిందని సూచించారు. పదవీ విరమణ అనేది ఉద్యోగరిత్య సహజమేనని ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మరింత సేవలు చేసేందుకు సాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ ప్రెసిడెంట్ సుదర్శన్, బ్రాంచ్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, కార్యదర్శి విజయేందర్, కన్వీనర్ కృష్ణకుమార్ గౌడ్, వెంకటస్వామి, యూనిట్ ఏజెంట్లు తమ్మలి మానయ్య, కరుణాకర్, రాములు, శ్రీధర్, అర్చన, లావణ్య, మల్లయ్య, పాండురంగారెడ్డి, నర్సింహులు, మనోహర్, శంకర్ పల్లి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణలపై
# తహసీల్దార్‌కు బీఆర్ఎస్ వినతి



**శంషాబాద్, (జనంసాక్షి):** శంషాబాద్ మండలంలోని సర్వే నెం. 626/2లో ఉన్న 177 ఎకరాల ఫారెస్ట్ ప్రభుత్వ భూమిని అక్రమ ఆక్రమణల నుంచి కాపాడాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ స్థానిక మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి తహసీల్దార్ రవీందర్ దత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ ఆక్రమణలో గతంలో 167 ఎకరాలకు ఫెన్సింగ్ ఉండగా, మిగిలిన 10 ఎకరాల గైరాన్ భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి ప్లాట్లుగా విక్రయిస్తున్నారని ఆరోపించారు.ఈ విషయంపై పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని వెంటనే పరిరక్షించాలని, అక్రమ ఆక్రమణలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ భూమిని తెలంగాణ ఉద్యమ కారులకు కేటాయించాలని కోరారు.లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతామని హెచ్చరిస్తూ, అధికారులు తక్షణమే స్పందించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో దేవరంపల్లి బుచ్చిరెడ్డి, జిల్లా నాయకులు చిన్నగండు రాజేందర్, కోణమొల్ల శ్రీనివాస్, సలివేంద్రి వెంకట్ రెడ్డి, బైరమోని మల్లేష్ ముదిరాజ్, మురళి గౌడ్, గుంటి చరణ్, రాచమల్ల రమేష్, పరందములు, మహేశ్ లు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి
# చెక్కులు అందజేసిన కొలన్ హనుమంత్ రెడ్డి



**నిజాంపేట్ ఏప్రిల్ 7(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఈ మేరకు మంగళవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, మాజీ కార్పొరేటర్ పాల క్రిష్ణా, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, రషీద్, సంజీవరెడ్డి, బేకు శ్రీనివాస్, బైరి ప్రశాంత్ గౌడ్, కొలన్ జీవన్ రెడ్డి, బుయ్యని శివ, సంతోష్ ముదిరాజ్, ఉస్మాన్ పాల్గొన్నారు.

## ఐడీ, ఆధార్ నమోదు శిబిరం రద్దు
# కారణం వెల్లడించిన అధికారులు

**హైదరాబాద్, (జనంసాక్షి):** హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఆడిటోరియంలో ఏప్రిల్ 7న నిర్వహించాల్సిన ప్రత్యేక ఐడీ, ఆధార్ కార్డు నమోదు శిబిరం తాత్కాలికం గా రద్దు చేయబడింది.కొత్త ట్రాన్స్‌జెండర్ చట్టం అమల్లోకి వచ్చిన నేపథ్యంలో జాతీయ ట్రాన్స్ జెండర్ పోర్టల్ సాంకేతిక సమస్యలతో పనిచేయకపోవడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్‌ల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేందర్ ఈ విషయాన్ని అధికారిక ప్రకటనలో వెల్లడించారు. పోర్టల్ సక్రమంగా పనిచేయకపోవడం వల్ల నమోదు ప్రక్రియ కొనసాగించడం సాధ్యం కాకపోవడంతో శిబిరాన్ని వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు. పోర్టల్ సమస్యలు పరిష్కారమైన వెంటనే తేదీని ప్రకటిస్తామని అధికారులు తెలిపారు.

## బీరప్ప గుడి నిర్మాణానికి
# దాతల సహాయం చేయండి

**కే సారం గ్రామస్తులు విజ్ఞప్తి**



**మోమిన్ పేట (జనంసాక్షి):** మోమిన్ పేట మండల పరిధిలోని కేసారం గ్రామంలో నిర్మాణం జరుగుతున్న యాదవుల ఆరాధ్య దైవం అయినా బీరప్ప గుడి నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గొల్ల శివ నందు గొల్ల అంజయ్య గొల్ల బీరప్ప గొల్ల మల్లేశం లు పేర్కొన్నారు మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కేశవరం గ్రామంలో నూతనంగా నిర్మాణం తలపెట్టిన బీరప్ప దేవాలయం ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని వారు కోరారు ఆలయ నిర్మాణం 80 శాతం పూర్తయిందని బండలు వేయడం గుడి నిర్మాణానికి విగ్రహాల ప్రతిష్ట పార్టీ పనులు నిర్మాణం దశలో ఉన్నాయని వాటి కోసమే దాతలు ముందుకు వచ్చి సహాయం ఇస్తే త్వరలో గుడి నిర్మాణం పూర్తి చేసి బ్రహ్మోత్సవాలు జరుపుకోవడానికి అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 9949 8061 93 సంప్రదించి దాతలు ఇచ్చిన విరాళాల రసీదు పొందాలని వారు సూచించారు.

# ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



**శంకర్ పల్లి, (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నందు ఆరోగ్య శిబిరం ను కౌన్సిలర్స్ ప్రారంభించారు.మొత్తం126 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సంబంధించిన మందులను ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్స్ మాట్లాడుతూ... ప్రభుత్వం చేపడుతున్నటువంటి వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్, ఉషా కిరణ్ విజయ్ కుమార్, పీచరి అఖిల యాదవ రెడ్డి, ఫైముదవేగం,దండు రాజేశ్వర్,చాకలి అశోక్, ఎంఎల్‌పి డాక్టర్ ప్రశాంతి ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు జరిగింది.

## కమిషనర్ ఆధ్వర్యంలో
# మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య పరీక్షల నిర్వహణ



**నిజాంపేట్ ఏప్రిల్ 7(జనంసాక్షి):** సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల ప్రకారం, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ , 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం దుండిగల్ సర్కిల్ లో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది , ఇతర సిబ్బంది అందరికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుండిగల్ వద్ద హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరిగింది, ఈ హెల్త్ క్యాంప్ నందు సిబ్బంది అందరికీ, అనంతరం డాక్టర్ ఆరోగ్య నిబంధనలు పాటించాలని వివరించారు. అలాగే టెస్టులు చేయించడం మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్వర్ణలత , దుండిగల్ సర్కిల్ ఏఎం ఓ హెచ్, డాక్టర్ విజయ మోహన్ రావు , సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిప్యూటీ ఇంజనీర్ అన్వేష్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ అశోక్, హాస్పిటల్ ఇన్చార్జ్ సిరాజ్ , సర్కిల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కాడ్లాపూర్ రైతులకు అండగా పట్నం నరేందర్ రెడ్డి
## టిఆర్ఎస్ కొడంగల్ తాలూకా వర్కింగ్ ప్రెసిడెంట్

**పరిగి (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని కాడ్లాపూర్, రాపోల్ గ్రామాల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా సేకరిస్తున్న నేపథ్యంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి రైతులకు అండగా రైతులు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం ఈ చర్యలను విరమించుకోవాలని, రైతుల పొట్ట పొట్టకూడదని బిఆరేస్ పార్టీ రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇవ్వడం జరిగింది.





# నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి

## పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవలు అందిస్తాం

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తడిసిన ప్రదీప్ రెడ్డి

**తలకొండపల్లి ఏప్రిల్ 07(జనంసాక్షి) :** సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల యువనాయకులు తడిసిన ప్రదీప్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన వంగూరు యోగానంద రెడ్డి అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది,సీఎం సహాయ నిధికి సహాయం కోరగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయ నిధి రూ,39 వేల చెక్కును మంగళవారం స్థానిక సర్పంచ్ మేరిగే భారతమ్మ గోపాల్,ఉప సర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డి,స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారుడు వంగూరు యోగానంద రెడ్డి,కి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సప్పిడి గణేష్ టి.చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ బి.శ్రీనివాస్ రెడ్డి,నాయకులు శ్రీరాంరెడ్డి,వంగూరు విష్ణువర్ధన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## చెరువులోకి స్నానానికి వెళ్లిన వ్యక్తి అదృశ్యం



**కోట్ పల్లి ఏప్రిల్ 07(జనంసాక్షి):** కోట్ పల్లి మండల పరిధిలోని ఇందోల్ గ్రామ చివర్లో లింగమయ గుడి పక్కన గల చెరువులో ఇందోల్ గ్రామానికి వ్యక్తి తలారి వెంకయ్య తండ్రి రామయ్య ఎప్పటి లాగే చెరువులోకి స్నానానికి వెళ్ళినారు మంగళవారం 11 గంటలకు అక్కడ అదుపు తప్పి చెరువులో మునిగి పోతుండగా ఉపాధి హామీ పనికి వెలిన గ్రామస్తులు చూసి వారి కుటుంబ సభ్యులకు తెలుపగా తదుపరి కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఇటి విషయాన్ని వారు కోట్ పల్లి పోలీస్ వారికి తెలుపడంతో గజ ఈతగాలతో గాలింపు చర్యలు చేపట్టినారు ఎంత వెతికిన ఆచూకీ లభించలేదు అదృశ్యమైన వ్యక్తి కొడుకు తలారి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

## క్రమశిక్షణతోనే విజయ శిఖరాలు సాధ్యం : సమతా వెంకట్ రెడ్డి



**చేవెళ్ల, ఏప్రిల్ 07 (జనంసాక్షి) :** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ళ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు వేడుకను ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు.. ప్రిన్సిపాల్ డా.సి.కాంచనలత అధ్యక్షతన, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎం.రమేష్ బాబు,డా.ఎం.ఏ. మాలిక్, ఎ.కవిత పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని దాని కోసం నిరంతరం శ్రమించాలన్నారు. పోటీ ప్రపంచంలో నిలవాలంటే కృషి, పట్టుదల తప్పనిసరి అని ఆమె వివరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. భావోద్వేగ ప్రసంగాలు ప్రత్యేకంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దేవర మణిహారెడ్డి, శ్రీనివాస్, ముడవత్ కృష్ణా నాయక్, మధుసూదన్ రెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అనంతరెడ్డి పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులపై జరుగుతున్న వివక్షను తక్షణమే నిర్మూలించాలి

## మత భేదం లేకుండా ప్రతి దళితునికి మానవ హక్కులు కల్పించాలి

## భారత్ ముక్తి మోర్చా, ప్రజాసంఘాల క్రిస్టియన్ సంఘాల నాయకులు డిమాండ్



**ముషీరాబాద్, ఏప్రిల్ 07 (జనం సాక్షి) :** దళిత క్రైస్తవులపై జరుగుతున్న వివక్షను తక్షణమేనిర్మూలించాలని, మత భేదం లేకుండా ప్రతి దళితునికి మానవ హక్కులు కల్పించాలని భారత్ ముక్తి మోర్చా, ప్రజాసంఘాల క్రిస్టియన్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద గౌరవం కోసం పోరాడుదాం రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ఐక్యంగా నిలుద్దాం అనే నినాదంతో భారత్ ముక్తి మోర్చా ఆధ్వర్యంలో దేవతి శ్రీనివాస్ అధ్యక్షతన దళిత క్రైస్తవులు శాంతి యుత నిరాహార దీక్ష ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రాష్ట్ర అధ్యక్షులు వి.దాసరం నాయక్ అంసోలే లక్ష్మణ్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, పులి కల్పన, బి ఎం ఎం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, జిల్లా అధ్యక్షులు దేవతి శ్రీనివాస్, నాయకులు మట్టి ప్రసాద్, బొంపల్లి రవితేజ, ప్రజాసంఘాల, క్రిస్టియన్ సంఘాల పలువురు నాయకులు మాట్లాడారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. షెడ్యూల్ క్యాస్ట్ కు చెందిన వ్యక్తులు క్రైస్తవ మతంలోకి మారితే వారి ఎస్సీ హోదా కోల్పోతారని పేర్కొనడం, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు ఆర్టికల్ 14, 15, 21, 25 లను బలహీనపరుస్తుందని, తక్షణమే న్యాయమూర్తులు పునః సమీక్షించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ హక్కులను పరిరక్షించాలన్నారు. చట్టం ముందు అందరూ సమానులనీ, సమాన రక్షణ హక్కు కల్పించాలని, ఎస్సీ హోదాను రక్షించాలి లేదా కుల వ్యవస్థ ను నిర్మూలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు లింగన్న, సతీష్ కుమార్, సామాజిక ప్రజాసంఘాల క్రిస్టియన్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రేపటి జీవం కోసం...

# ప్లాస్టిక్ రహిత ప్రపంచాన్ని నిర్మిద్దాం




**ప్రకృతి ఒడిలో మనిషి సృష్టించిన ఒక భయంకరమైన రక్కసి 'ప్లాస్టిక్'. ఒకప్పుడు సౌకర్యం కోసం కనిపెట్టిన ఈ వస్తువు, ఇప్పుడు భూగోళం మీద ఉన్న సకల జీవరాశుల ఉనికికే ముప్పుగా మారింది. నేడు ప్లాస్టిక్‌ను నియంత్రించకపోతే, భవిష్యత్తులో జీవవైవిధ్యం కేవలం పుస్తకాల్లో మాత్రమే కనిపిస్తుంది.**

ప్లాస్టిక్ అనేది త్వరగా భూమిలో కలిసిపోయే పదార్థం కాదు. ఇది విచ్ఛిన్నం కావడానికి వందల సంవత్సరాలు పడుతుంది. దీని వల్ల కలిగే నష్టాలు అపారం వీధుల్లో పారేసే ప్లాస్టిక్ కవర్లను ఆహారంగా భ్రమించి ఆవులు, ఇతర జంతువులు తింటున్నాయి. దీనివల్ల వాటి జీర్ణక్రియ దెబ్బతిని మరణిస్తున్నాయి. సముద్రాల్లో కలిసే ప్లాస్టిక్ వల్ల తిమింగలాలు, తాబేళ్లు, విభిన్న రకాల జలచరాలు అంతరించిపోతున్నాయి. ప్లాస్టిక్ వస్తువుల్లో వేడి పదార్థాలు తీసుకోవడం వల్ల అందులోని రసాయనాలు శరీరంలోకి చేరి క్యాన్సర్, హార్మోన్ల అసమతుల్యత వంటి ప్రమాదకర వ్యాధులకు కారణమవుతున్నాయి. మనుషుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. అటు జీవరాసులు, ఇటు మానవమనుగడను కాకుండా ప్రకృతిని సైతం విధ్వంసం చేస్తున్నాయి. ప్లాస్టిక్ భూమి పొరల్లో చేరి నీరు ఇంకకుండా అడ్డుకుంటుంది. దీనివల్ల భూగర్భ జలాలు తగ్గిపోతాయి. కాల్చడం వల్ల వెలువడే విషవాయువులు గాలిని కలుషితం చేసి ఓజోన్ పొరకు తూట్లు పొడుస్తున్నాయి. ప్లాస్టిక్ చాల ప్రమాదకరమని తెలిసినా, ప్రజల్లో ఇంకా అజాగ్రత్త కనిపిస్తోంది. సులభంగా దొరికే కారణంగా అధిక వినియోగం, "నేను వాడే ఒక కవర్ వల్ల ఏం జరుగుతుందిలే" అనే ఆలోచనే నేడు టన్నుల కొద్దీ వ్యర్థాలకు కారణం. ప్రభుత్వాలు ప్లాస్టిక్ నిషేధం గురించి చట్టాలు చేస్తున్నా, క్షేత్రస్థాయిలో పరిశీలించకపోవడం ప్రత్యామ్నాయాలను అందుబాటులోకి తీసుకురాకపోవడం వల్ల ఈ సమస్య మరింత జటిలమవుతోంది. ఇప్పటికైనా ప్లాస్టిక్ మహమ్మారి నుండి బయటపడాలంటే ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా పోరాడాలి. ప్లాస్టిక్ సంచులకు బదులుగా జనపనార, కాటన్ సంచులను వాడటం అలవాటు చేసుకోవాలి. స్టీలు బాటిళ్లు, గాజు పాత్రల వాడకాన్ని పెంచాలి. వాడకాన్ని తగ్గించడం, తిరిగి వాడటం, పునరుద్ధరించడం అనే సూత్రాలను పాటించాలి. ప్రభుత్వం ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తూ ప్లాస్టిక్ ఉత్పత్తి చేసే పరిశ్రమలపై కఠిన నిబంధనలు విధించాలి. బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ వేసే వారికి భారీ జరిమానాలు విధించాలి. స్వచ్ఛంద సంస్థలు, మహిళా సాధికారత సంఘాలను సమన్వయము చేస్తూ అన్ని రకాల పరిమాణాలు గల జనపనార, కాటన్, ఇతర ప్లాస్టిక్ రహిత సంచులు తయారు చేసేలా ప్రోత్సహించాలి, చిన్నతనం నుండే పాఠశాలల్లో ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను బోధించాలి. పర్యావరణాన్ని ప్రేమించడం పిల్లలకు నేర్పించాలి. పిల్లలకు ఆస్తులు ఇవ్వకపోయినా పర్వాలేదు కానీ, విషపూరితం కాని గాలిని, ప్లాస్టిక్ లేని భూమిని అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది. "ప్లాస్టిక్ వద్దు – పర్యావరణమే ముద్దు" అనే నినాదాన్ని ప్రతి గ్రామంలో, ప్రతి కాలనీలలో ప్రచారం చేయాలి, ఎవ్వరు అమ్మకుండా చూడాలి, ఎవ్వరు కొనకుండా ఉండాలి. ప్రతి ఒక్కరూ తమ జీవనశైలిలో భాగంగా ప్లాస్టిక్ వాడకుండా తమని తాము మార్చుకోవాలి. ప్లాస్టిక్ భూమిని మింగేయక ముందే, ప్లాస్టిక్ వాడకాన్ని మానేద్దాం..



వై. సంజీవ కుమార్
ఫౌండర్ &
ప్రెసిడెంట్,
స్కై ఫౌండేషన్,
9393613555,
9493613555

# జవహర్‌నగర్ శాంతినగర్‌లో భక్తి శ్రద్ధలతో మారియమ్మన్ తిరునాళ్లు

**జవహర్‌నగర్, ఏప్రిల్ 7 (జనంసాక్షి):** జవహర్ నగర్ పరిధిలోని శాంతినగర్‌లో మూడు రోజుల పాటు మారియమ్మన్ పండుగ ఉత్సవాలు ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ అళగిరి చిత్ర సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అళగిరి చిత్ర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, తమిళనాడులో శక్తి మారియమ్మన్, కరు మారియమ్మన్, ముత్తు మారియమ్మన్ వంటి అమ్మవార్లను ప్రతి గ్రామంలో అంగరంగ వైభవంగా ఆరాధించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. ఈ పండుగలు ప్రధానంగా వర్షాభివృద్ధి, పంటల సమృద్ధి, గ్రామ ప్రజలను కలరా, చికెన్‌పాక్స్ వంటి వ్యాధుల నుండి కాపాడాలని కోరుతూ నిర్వహించబడతాయని తెలిపారు. మాతృస్వామిక వ్యవస్థలో ఈ అమ్మవార్లు వ్యవసాయం, ఆరోగ్యం, గ్రామ రక్షణ వంటి



అంశాలకు సంకేతాలుగా భావించబడతారని ఆయన వివరించారు. గ్రామానికి కావలదైవంగా భావించే మారియమ్మన్‌కు సంవత్సరానికి ఒకసారి తిరునాళ్లు, ఊరేగింపులు, ప్రత్యేక నైవేద్యాలతో పూజలు నిర్వహించడం ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఇంకా తమిళ సంప్రదాయాల ప్రకారం, కుటుంబ శ్రేయస్సు, వివాహాలు, శుభకార్యాల ముందు అమ్మవారిని దర్శించుకోవడం తప్పనిసరి ఆచారమని తెలిపారు. ఉదయం శుభ్రతతో ప్రారంభమయ్యే పూజలు, దీపారాధనలు, చక్కెర పొంగల్, పాయసం, కొబ్బరి, పెరుగు అన్నం వంటి నైవేద్యాలతో భక్తులు అమ్మవారిని పూజించి, అనంతరం ప్రసాదాన్ని పంచుకుంటారని వివరించారు. మహిళలు ఉపవాసంతో పూజల్లో



పాల్గొని, సాయంత్రం దీపాలు వెలిగించడం, అగరుబత్తులు, సాంబ్రాణి చూపించడం సంప్రదాయంగా కొనసాగుతుందని చెప్పారు. ఐదుగురు ముత్తైదువులకు తాంబూలాలు అందించి ఆశీస్సులు పొందడం కుటుంబ శ్రేయస్సుకు శుభప్రదంగా భావిస్తారని పేర్కొన్నారు. ముప్పై సంవత్సరాల క్రితం తమిళనాడు నుండి తెలంగాణకు వలస వచ్చిన ప్రజలు ఇక్కడ కూడా తమ సంప్రదాయాలను కొనసాగిస్తూ, బస్తీల్లో భక్తి భావంతో ఈ పండుగలను నిర్వహిస్తున్నారని తెలిపారు. కుటుంబాల శ్రేయస్సు కోసం, ప్రాంత ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ కొందరు భక్తులు శివసత్తులతో కలిసి ప్రత్యేక ప్రతిజ్ఞలు పాటిస్తూ అమ్మవారిని దర్శించుకున్నారని చెప్పారు. ఈ ఉత్సవాల్లో స్థానిక ప్రజలు భారీగా పాల్గొని, భక్తి భావంతో అమ్మవారిని ఆరాధించారు.

# కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలి

## మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



**కాప్రా, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మంగళవారం కాప్రా హెడ్ వెటర్నరీ డాక్టర్ శ్రీనివాస్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ వేసవి కాలం దృష్ట్యా చర్లపల్లి డివిజన్ వ్యాప్తంగా పెరిగిపోతున్న వీధి కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. డివిజన్‌లోని వివిధ కాలనీలు బస్తీలలో వీధి కుక్కల వల్ల స్థానికులు, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎండ తీవ్రత వల్ల కుక్కలు మరింత ఆవేశానికి లోనయ్యే అవకాశం ఉన్నందున, తక్షణమే నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు. చర్లపల్లి 90% కుక్కలకు స్టెరిలైజేషన్ జరిగిందని ఎండ కాలం అని ఆహారం మంచి నీరు స్పాట్స్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించడం జరిగిందని తెలిపారు. వీధి కుక్కలకు సకాలంలో సంతాన సాఫల్య స్శస్త్రచికిత్సలు ఏ బి సి, యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ ఏ ఆర్ వి చేయాలి. కుక్కల బెడద ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక బృందాలతో వాటిని పట్టుకోవాలి. నివాస ప్రాంతాల్లో కుక్కల వల్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.వారి చర్చించారు. తల్లి తండ్రులు కుటుంబ సభ్యులు కాలనీ సంక్షేమ సంఘం నాయకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# విద్యను వ్యాపార వస్తువుగా మారుస్తున్న ప్రభుత్వాలు

- ఎల్‌కెజి చదువులకు లక్షలలో వసులు చేస్తున్న ఏవిఎన్ అగస్త్యాయ స్కూల్
- బీజేపీ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి లేక్ ఫీల్డ్ స్కూల్‌ను సిఎం ప్రారంభించడం సిగ్గు మాలిన చర్య : బొంగు వెంకటేష్ గౌడ్



**హయత్‌నగర్, ఏప్రిల్ 7 (జనం సాక్షి) :** విద్యను వ్యాపారం చేస్తూ లక్ష లలో ఫీజులు వసూలు చేస్తూ దోపిడికి పాల్పడుతున్నారని, ఇబ్రహీంపట్నం లో ఏవిఎన్ లేక్ ఫీల్డ్ అనే కార్పొరేట్ గ్లోబల్ స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి హోదాలో వెళ్లడం సిగ్గుమాలిన చర్య అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జి, రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం ఇస్తే విద్యా శాఖను తన గుప్పెట్లో పెట్టుకుని విద్యను వ్యాపారమయం చేస్తున్నదని ఏద్దవా చేశారు. ఇంటర్నేషనల్ గ్లోబల్, ఎక్సెల్ ప్రీమియం, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అనే కొత్త కొత్త పేర్లతో కోర్పొరేట్ విద్యను అరికట్టడం పోయి, ముఖ్యమంత్రి హోదాలో ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో గ్లోబల్ స్కూల్ అనే పేర్లు పెట్టడం చట్ట విరుద్ధమని తెలియ జేశారు.ముఖ్యమంత్రి హోదాలో ఫీజులు దోపిడీ చేసే కార్పొరేట్ విద్యా సంస్థల ప్రారంభోత్సవానికి వెళ్లడం, ఒకవైపు ప్రవేట్ స్కూల్లో చదువుకోవద్దు అనడం, మరోవైపు కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న ఏవిఎన్ లేక్ ఫీల్డ్ అనే కార్పొరేట్ గ్లోబల్ విద్యాసంస్థ ఎల్ కె జి కి 5 లక్షల రూపాయలు ఫీజులు వసులు చేస్తున్నగాని వాటిని అరికట్టలేని చేతగాని ప్రభుత్వం ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవానికి వెళ్లడం ప్రజలకు, విద్యార్థులకు ఏమి సంకేతం ఇస్తున్నట్లు అని దుయ్యబట్టారు. ప్రజాపాలన ప్రభుత్వమని ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తానని, నీతులు చెప్పి విద్యాశాఖను రెండు సంవత్సరాలు తన దగ్గర పెట్టుకొని విద్యా శాఖను సమీక్ష చేయకుండా, ముఖ్యమంత్రి మరోవైపు కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తూన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రంగారెడ్డి వియ్యంకుడు బిజెపి ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డికి సంబంధించిన ఏబీఎన్ లేక్ ఫీల్డ్ అనే గ్లోబల్ స్కూల్ ప్రారంభోత్సవానికి వెళ్లడం, డిపిఎస్ స్కూల్ పేరుతో లక్షల్లో ఫీజులు వసూలు చేయడం, అలాంటి వ్యక్తులకి మళ్లీ ఏవిఎన్ గ్లోబల్ లేక్ ఫీల్డ్ అనే విద్యా సంస్థను ప్రోత్సహించడాన్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని వారు దుయ్యబట్టారు.

# జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరుస్తాం : అరికెపూడి

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 7( జనంసాక్షి) :**



శేరిలింగంపల్లి జర్నలిస్టులకు సొంతింటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తామని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపుడి గాంధీ, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపుడి గాంధీ, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులతో మంగళవారం నగరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. టీయూడబ్ల్యూజే శేరిలింగంపల్లి శాఖ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ సలీమ్ పాషా, మేకల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు మాధవ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లిలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం జరగాలంటే మరో రెండు ఎకరాల భూమిని కేటాయించాలని యూనియన్ నేతలు కోరారు.సమస్య పరిష్కారానికి త్వరలో రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో సమావేశం అవుతామని ఎమ్మెల్యే గాంధీ, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి లు హామీ ఇచ్చారు.జర్నలిస్టుల సంక్షేమం కోరుతూ ఇప్పటికే గతంలో ఎకరా భూమిని కేటాయించిన ఎమ్మెల్యే గాంధీ అందరికీ న్యాయం జరిగేలా మరొక సారి ఈ అంశంలో చొరవ చూపటం, ప్రెస్ అకాడమీ చైర్మన్ తో సమావేశం అవ్వటం శుభ పరిణామం అని శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కొండా విజయ్ సీనియర్ జర్నలిస్ట్ శ్యామ్, నియోజకవర్గ కోశాధికారి వరుణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యాసీన్ తదితరులు పేర్కొన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులకు మద్దతు



**రాజేంద్రనగర్,ఏప్రిల్7(జనంసాక్షి) :** భూములు కోల్పోతున్న రైతులకు మద్దతుగా పరిగి ప్రాంతానికి వెళ్లాలని భావించిన మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డిలను పోలీసులు గృహ నిర్బంధం చేయడాన్ని మణికొండ బి.ఆర్.ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి తీవ్రంగా ఖండించారు. రైతుల సమస్యలు తెలుసుకోవడం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో వెళ్లే నాయకులను అడ్డుకోవడం అన్యాయమని పేర్కొన్నారు. అప్పా జంక్షన్ వద్ద వారిని అడ్డుకుని అరెస్ట్ చేయడం, రైతుల పరిస్థితులను తెలుసుకోవడాన్ని కూడా నేరంగా చూడడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం కోసం పోరాటం చేస్తున్న నాయకులను అడ్డుకోవడం తగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, ఉపేందర్నాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, రూప రెడ్డి, సుమనళిని, షేక్ ఆరిఫ్, రేఖ, వెంకట్, రవి సాగర్ లు ఏకగ్రీవంగా ఖండించారు.